RNI: TELTEL12349

# మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

MSG మన సాక్షి గొంతుక

తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంపుటి :1 సంచిక : 128 పేజీలు : 6 శనివారం28 సెప్టెంబర్2024

Digital Edition

# నా మతం మానవత్వం..

**మన సాక్షి గొంతుక డెస్క్**



నా మతం ఏంటని అడుగుతున్నారా? నా మతంమానవత్వం.. డిక్లేషరేషన్లో రాసుకోండి అని వైఎస్సార్సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ స్పష్టం చేశారు. శుక్రవారం తాడేపల్లిలోని వైఎస్సార్సీపీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వైఎస్ జగన్ మాట్లాడుతూ.. నా మతం ఏంటని అడుగుతారా? నా మతం మానవత్వం. నా కులం, మతం ఏంటో ప్రజలందరికి తెలుసు. నా మతం మానవత్వం. నాలుగు గోడల మధ్య నేను బైబిల్ చదువుతా. బయటకు వెళ్తే అన్ని మతాలను గౌరవిస్తా. హిందూమత ఆచారాలను పాటిస్తా. ఇస్లాం, సిక్కు మత సంప్రదాయాలను గౌరవిస్తా. కూటమిలోని చంద్రబాబు లడ్డూ విశిష్టతను కించపరుస్తుంటే బీజేపీ ఎందుకు ప్రశ్నించడం లేదని అన్నారు. ఒక మాజీ సీఎంకే ఈ పరిస్థితి ఎదురైతే.. దళితుల పరిస్థితి ఏంటి? అని ప్రశ్నించారు. గుళ్లకు వెళ్లి చంద్రబాబు తప్పు చేశారని, తాము కాదని దేవుడికి చెప్పండి'అని వైఎస్సార్సీపీ శ్రేణులకు వైఎస్ జగన్ పిలుపునిచ్చారు. ఏపీలో రాక్షస రాజ్యం నడుస్తోందంటూచంద్రబాబు క్షుద్ర రాజకీయాలపై వైఎస్సార్సీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్రెడ్డి మండిపడ్డారు. శుక్రవారం ఆయన తాడేపల్లిలోని ఆ పార్టీ కేంద్ర కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. దేవుడి దర్శనానికి వెళ్తామంటే అడ్డుకునేందుకు చూస్తున్నారని.. నోటీసులు ఇచ్చి అడ్డుకునే ప్రయత్నం చేశారని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో గతంలో ఎన్నడూ చూడని రాక్షస రాజ్యం నడుస్తోంది. దేవుడి దగ్గరకు వెళ్లే కార్యక్రమాన్ని కూడా అడ్డుకునే మనస్తత్వం నా రాజకీయ జీవితంలో ఏనాడూ చూడలేదురాష్ట్రంలో గతంలో ఎన్నడూ చూడని రాక్షస రాజ్యం నడుస్తోంది. దేవుడి దగ్గరకు వెళ్లే కార్యక్రమాన్ని కూడా అడ్డుకునే మనస్తత్వం నా రాజకీయ జీవితంలో ఏనాడూ చూడలేదు. దేవుడి దర్శనానికి వెళ్తుంటే కూడా అడ్డుకుంటున్నారు. అందుకే ఇది రాక్షస రాజ్యం. ఇంకా ఆశ్చర్యం ఏమిటంటే.. వైయస్సార్సీపీకి చెందిన నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్పొరేటర్లు, పార్టీ శ్రేణులకు నోటీసులు ఇచ్చారు. ఇక ఆ నోటీసులో ఏం రాశారంటే అంటూ.. చదివి వినిపించారు. 'మాజీ సీఎం వైయస్ జగన్ తిరుమల తిరుపతి సందర్శనకు, సదరు కార్యక్రమానికి అనుమతి లేనందున, మీ ఆధ్వర్యంలో కార్యకర్తలతో, మరియు మీ సొంత వాహనాల్లో బయలుదేరి తిరుపతి చేరుకుని, వారు నిర్వహించే కార్యక్రమంలో పాల్గొంటారని సమాచారం. కావున అనుమతి లేని పై తెలిపిన కార్యక్రమంలో పాల్గొనడం, చట్టరీత్యా వ్యతిరేకమని తెలియజేస్తున్న నోటీస్'. అంటే, జగన్ అనే వ్యకి మాజీ ముఖ్యమంత్రి. ఆయన తిరుమల తిరుపతి దేవుడిని దర్శించుకునేందుకు వెళ్తుంటే, అందుకు మీకు పర్మిషన్ లేదు

# పురాతన మెట్ల బావుల పునరుద్ధరణ


**మన సాక్షి గొంతుక డెస్క్**

మూసీ పరివాహక ప్రాంతంలో చారిత్రాత్మక భవనాలను పర్యాటక ప్రాంతాలుగా తీర్చిదిద్దుతామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. హైదరాబాద్ సంస్కృతిని ప్రతిబింబించే కట్టడాల పరిరక్షణ కు ముందుకు రావాలని ఆయన పారిశ్రామికవేత్తలకు సూచించారు. రాష్ట్రంలో సంక్షేమంతో పాటు పర్యాటక రంగాన్ని కూడా ముందుకు తీసుకెళతామని తెలిపారు. హైదరాబాద్ లోని పలు పురాతన మెట్ల బావుల పునరుద్ధరణ కోసం సీఐఐ తో రాష్ట్ర పర్యాటక శాఖ శుక్రవారం ఒప్పందం చేసుకుంది. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ మూసీ ప్రక్షాళన కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుందన్నారు. గత ప్రభుత్వాల నిర్లక్ష్యంగా కారణంగా నగరంలోని అనేక చారిత్రక కట్టడాలు శిథిలావస్థకు చేరుకున్నాయని సీఎం అన్నారు. ప్రస్తుతం పాత అసెంబ్లీ భవనాన్ని పునరుద్ధరిస్తున్నామని, త్వరలోనే అందులో శాసన మండలి ఏర్పాటు చేయనున్నట్లు ముఖ్యమంత్రి వెల్లడించారు.




# రిలయన్స్ ఫౌండేషన్ రూ.20 కోట్ల విరాళం

**మన సాక్షి గొంతుక డెస్క్**



తెలంగాణలో ఇటీవల కురిసిన భారీ వర్షాలు, వరదల కారణంగా ప్రజలు అతలాకుతలమయ్యారు. వరద ప్రభావిత ప్రాంతాల పునరుద్ధరణ నిమిత్తం పలువురు ప్రముఖులు విరాళాలు అందజేస్తున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి సహాయ నిధికి విరాళాలు వెల్లువెత్తుతున్నాయి. తాజాగా సీఎంఆర్ఎఫ్ కు రిలయన్స్ ఫౌండేషన్ రూ.20 కోట్ల విరాళం అందజేసింది. ఈ మేరకు నీతా అంబానీ తరపున రిలయన్స్ ప్రతినిధులు శుక్రవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా రేవంత్ ఈ బృందాన్ని అభినందించారు.. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులతో పాటు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కూడా ఉన్నారు.

# డిప్యూటీ సీఎం భట్టి ఇంట్లో భారీ దొంగతనం..

**మన సాక్షి గొంతుక డెస్క్**



తెలంగాణ ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఇంట్లో దొంగలు పడ్డారు. ప్రభుత్వంలో టాప్ 2 ప్లేస్లో ఉన్న భట్టి ఇంటోనే దొంగలు పడటం ఇప్పుడు సంచలనంగా మారింది. " ఆయన ఇంట్లోంచి భారీగా నగదు, బంగారు ఆభరణాలు దోచుకెళ్లినట్లు సమాచారం. బంజారాహిల్స్ రోడ్ నెంబర్ 14లోని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఇంట్లో చోరీ జరిగింది. ఈ దొంగతనంపై పోలీసులకు ఫిర్యాదు చేయగా.. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు ఖాకీలు. నిందితుల ఆచూకీ కోసం గాలించగా.. వారంతా పశ్చిమబెంగాల్లో ఉన్నట్లు గుర్తించారు. నిందితులను ఖరగ్పూర్ రైల్వే స్టేషన్లో అరెస్ట్ చేశారు బెంగాల్ పోలీసులు. నిందితులు బీహార్కు చెందిన రోషన్ కుమార్ మండల్, ఉదయ్ కుమార్ ఠాకూర్గా గుర్తించారు. వీరి వద్ద నుంచి రూ. 2.2 లక్షల నగదు, 100 గ్రాముల బంగారం, విదేశీ కరెన్సీని స్వాధీనం చేసుకున్నారు పోలీసులు. బెంగాల్ పోలీసులు నిందితులను అరెస్ట్ చేయడంతో.. వారిని అదుపులోకి తీసుకునేందుకు బెంగాల్కు వెళ్లారు బంజారాహిల్స్.

# రుణమాఫీ జరిగే వరకు నేను నిద్రపోను,

# రేవంత్ రెడ్డిని నిద్రపోనీయను.

**మన సాక్షి గొంతుక డెస్క్**



రైతులకు రూ. 2 లక్షల రుణమాఫీ జరిగే వరకు తాను నిద్రపోనని, సీఎం రేవంత్ రెడ్డిని నిద్రపోనీయనని బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీష్రావు అన్నారు. రైతుబంధు కేసీఆర్ హయంలో నాట్లకు అందిస్తే, ఈ ప్రభుత్వం పంట కోతకు వచ్చినా రైతుబంధు రాలేదని విమర్శించారు. కాంగ్రెస్ హయంలో దొంగరాత్రి కరెంట్ ఇస్తుంటే.. కేసీఆర్ కడుపు నిండా కరెంట్ ఇచ్చారని అన్నారు. నంగునూరు మండల కేంద్రంలో బీఆర్ఎస్ నేతలు ధర్నా చేపట్టారు. రూ. 2 లక్షల రుణమాఫీతో పాటు రైతులకు తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ ధర్నా లో మాజీ మంత్రి హరీష్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..రైతులకు 2 లక్షల రుణమాఫీ జరిగే వరకు నేను నిద్రపోను, రేవంత్ రెడ్డిని నిద్రపోనీయను. రైతుబంధు కేసీఆర్ హయంలో నాట్లకు అందిస్తే, ప్రభుత్వం పంట కోతకు వచ్చినా రైతుబంధు రాలేదు. కాంగ్రెస్ హయంలో దొంగరాత్రి కరెంట్ ఇస్తుంది.. కేసీఆర్ కడుపు నిండా కరెంట్ ఇచ్చిండు. కేసీఆర్ ఉండగా 24 గంటల కరెంటు వచ్చింది.. ఇప్పుడు ఎందుకు వస్తలేదు. కరోనా సమయంలోనూ రైతు బంధు టైంకు ఇచ్చినం. వీళ్ళకేం పుట్టింది ఇప్పుడు.. కోతలు కొస్తున్నా రైతు బందు రావడం లేదు. రేవంత్ రేడ్డి మాటలు కోటలు దాటుతున్నాయి..ఈ వానాకాలం రూ. 7,500 లేదు.. గతంలో ఇచ్చిన రూ. 5 వేలు లేదు. రైతు బంధు ఇవ్వకుండా రైతుల్ని అప్పుల పాలు చేస్తున్నారు.

# నాలుగు కుంకీ ఏనుగులను

# పంపడానికి సిద్ధం

**మన సాక్షి గొంతుక డెస్క్**




ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మావోలతో సహా నాలుగు కుంకీ ఏనుగులను పంపడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు కర్ణాటక మంత్రి ఈశ్వర్ బి. ఖండ్రే.. ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల మధ్య ఆరు కీలకమైన ఒప్పందాలు జరిగాయి.. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, అటవీ పర్యావరణ శాస్త్ర సాంకేతిక శాఖల మంత్రి పవన్ కల్యాణ్ కర్ణాటక రాష్ట్ర అటవీ పర్యావరణ శాఖల మంత్రి ఈశ్వర్ బి. ఖండ్రే సమావేశం అయ్యారు.. ఈ భేటీలో రెండు రాష్ట్రాల అటవీ శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.. అనంతరం మీడియాతో ఈశ్వర్ బి. ఖండ్రే.. ఈ ఎంఓయూ కి సహకరించిన ఇరు రాష్ట్రాల సీఎంలు, డిప్యూటీ సీఎంలు, అధికారులకు ధన్యవాదాలు తెలిపారు..ఇక, ఎంఓయూ ద్వారా స్మగ్లింగ్ ను అరికట్టడానికి ఉపయోగపడుతుందన్నారు ఈశ్వర్.. ఏనుగుల దాడి అంశంలో కుంకీ ఏనుగులు బాగా ప్రావీణ్యం కలిగిన మావటీలతో అందిస్తామని వెల్లడించారు.. ఆంధ్రప్రదేశ్లో కర్ణాటక మావటీలకు ప్రత్యేక శిక్షణ ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామన్నారు.. మా దగ్గర ఉన్న ఫారెస్ట్ గవర్నెన్స్ ట్రాకింగ్ టెక్నాలజీ ఏపీకి ఇవ్వడానికి మేం అంగీకరించామని తెలిపారు.. ఎకో టూరిజంలో ఉన్న అవసరాలను మేం గుర్తించి.. రెండు రాష్ట్రాల మధ్య ఒక ఒప్పందానికి వచ్చామని తెలిపారు..

# బూత్ స్థాయి లో పార్టీ ని బలోపేతం చేసినప్పుడే స్థానిక సంస్థల్లో గెలుస్తాం

**మన సాక్షి గొంతుక /షాద్ నగర్**



కొందుర్గు మండలం భైరంపల్లి, పర్వతాపూర్ గ్రామాల్లో బిజెపి మండల సభ్యత్వ ప్రముఖ్ చిట్టెం లక్ష్మీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో సభ్యత్వం నమోదు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి హాజరు కావడం జరిగింది.బిజెపి సభ్యత్వ నమోదు



కార్యక్రమం గురించి విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతాప్రపంచం లోనే అత్యధిక సభ్యత్వాలు కల్గిన పార్టీ బిజెపి పార్టీ అని అన్నారు.గత పది సంవత్సరాలలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ప్రపంచ దేశాల్లోకెల్లా మన దేశాన్ని అగ్రగామిగా నిలిపారని అన్నారు.అన్ని వర్గాల అభివృద్దె లక్ష్యంగా మోదీ, పరిపాలన చేస్తున్నారు కాబట్టే ప్రజలు భాజపా సభ్యత్వం తీసుకోడానికి ముందుకొస్తున్నారని అన్నారు.ప్రతి పోలింగ్ బూత్ లో రెండు వందలకు తగ్గకుండా సభ్యత్వం చేసి పార్టీ ని పటిష్టం చేయాలని కోరారు.బూత్ స్థాయి లో పార్టీ ని బలోపేతం చేసినప్పుడే స్థానిక సంస్థల్లో విజయం సాధిస్తామని అన్నారు.ఈ కార్యక్రమం లో బిజెపి నాయకులు బల్వంత్ రెడ్డి, చేగు సుధాకర్, బోయ అశోక్, బూత్ అధ్యక్షులు గడ్డమీది రవి, మరాఠి సురేష్, చిన్నయ్య, గోపాల్, పోచయ్య, బాలరాజ్, రామయ్య, గోపాల్ రెడ్డి, వడ్ల రవి, సుధాకర్ రెడ్డి, మంగన్నగారి వెంకట్ రెడ్డి, వడ్ల శంకరయ్య చంద్రకళ, చెన్నమ్మ జంగయ్య, ఆనందం మరియు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మాల మాదిగలకు సమాన న్యాయం చేసే వ్యక్తి "ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు"

**వరంగల్, సెప్టెంబర్ 27 (మన సాక్షి గొంతుక):**



ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్పీ నాయకులు ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు హైదరాబాద్ లోని మాల ఉద్యోగస్తుల ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడిన మాటలను వక్రీకరించి మాట్లాడడం సిగ్గుచేటని మాదిగ కులం కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయలేదని మాల కులస్తులు మాత్రమే వేశారని అన్నట్లు వక్రీకరించి ఎమ్మెల్యే నాగరాజు ని రాజీనామా చెయ్యాలి అనడం పద్ధతి కాదన్నారు. మాల కులస్తులు 6000 మంది ఉంటే 60000వేళా మంది మాదిగలు ఉంటే గతంలో మంద కృష్ణ మాదిగ మధిర మరియు వర్ధన్నపేట నియోజకవర్గాల్లో ఎందుకు గెలువలేదని హెద్దేవా చేశారు. ఎమ్మార్పీఎస్ నాయకుల దృష్టిలో ఎమ్మెల్యే నాగరాజు కేవలం మాల కులస్తుల కోసం మాత్రమే పనిచేస్తున్నట్లు మాలలకే ఏజెంట్ అన్నట్లు మాట్లాడడం హాస్యాస్పదం అన్నారు. సబ్బండ కులాల కోసం వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజల అభివృద్ధి కోసం పనిచేసే వ్యక్తి కేఆర్ నాగరాజు అని తెలిపారు. ఎక్కడ సందు దొరుకుతుందో అన్నట్లు ఎమ్మార్పీఎస్ నాయకులు ఎదురు చూస్తున్నారని అన్నారు. ఇకనుండి అయినఎమ్మార్పీఎస్ నాయకులు బీజేపీ మాయలో ఉండి పనిచేయడం సిగ్గుచేటని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మన్నే బాబూరావు అన్నారు. అనంతరం వరంగల్ జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ నరకుడు వెంకటయ్య మాట్లాలాడుతూ.. మాల మాదిగ కులాలకు సమ న్యాయం చేసే వ్యక్తి కేఆర్ నాగరాజు ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు తో ఎక్కువ మందికి రానున్న గ్రామపంచాయతీ ఎన్నికల్లో దళితులకు అందులోను మాదిగలకు లబ్ది కలిగించే విదంగా అడుగులు వేస్తున్న ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు కాంగ్రెస్ పార్టీకి నమ్మిన బంటుగా ఉంటున్న కులాలు మాదిగ ఉప కులాలు మాల ఉప కులాలని తెలిపారు. దళిత కులాలు ఎప్పటికి బీజేపీ పార్టీని ఆదరించవని ఎమ్మార్పీఎస్ నాయకులు ఈ విషయాన్ని గమనించి బీజేపీ పార్టీకి దూరంగా ఉండాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మల్లెపాక సమ్మయ్య, ఐత ప్రవీణ్, చీటూరి రాజు, రవి, కౌన్సిలర్ రవీందర్, కొండేటి మధు, చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

# ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీకి ఘన నివాళులు

**సెప్టెంబర్ 27 (మన సాక్షి గొంతుక):**



ఆత్మకూరు(ఎం)మండల పరిధిలోని పల్లెర్ల గ్రామ చేనేత సహకార సంఘ భవనంలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు, ఈ సందర్భంగా చేనేత సహకార సంఘం అధ్యక్షులు ఏలూరి సుదర్శన్ మాట్లాడుతూ పద్మశాలి ముద్దుబిడ్డ కీర్తిశేషులు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా వారికి నివాళులు అర్పించామని తెలిపారు,క్విట్ ఇండియా పోరాటంలో ముందు నిలిచి పోరాడిన స్వాతంత్ర్య సమర యోధులు మంత్రి పదవిని సైతం లెక్కచేయకుండా ప్రత్యేక రాష్ట్రం కోసం తన నివాసాన్ని కూడా ఉద్యమం కోసం త్యాగం చేసిన గొప్ప మహానుభావుడు అని వారు చేసిన సేవలను గుర్తు చేశారు,ఈ కార్యక్రమంలో చేనేత సంఘం ఉపాధ్యక్షులు సాయిని అశోక్, చేనేత సంఘం డైరెక్టర్లు గుర్రం వాసుదేవ్,గుర్రం మల్లేష్, చేనేత నాయకులు గుర్రం నారాయణ,ఏలే విశ్వనాధం, పొదుగు వెంకటేష్,సాయిని పురుషోత్తం,రాపోలు వెంకటేష్,ఏలూరి వెంకటేష్, గుర్రం భిక్షపతి,సాయిని వెంకటేష్,పొదుగు సత్యనారాయణ,ఏలూరి లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు,

# పారిశుధ్య కార్మికులు ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలి ఎంపీడీఓ రాములు నాయక్

## ఆరోగ్యాన్ని పరిశీలించిన ఎంహెచ్ఓ డా. వంశీకృష్ణ





సెప్టెంబర్ 27 మన సాక్షి గొంతుక

ఆత్మకూరు(ఎం)స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా మండల ప్రాధమిక ఆరోగ్య కేంద్రంలో స్థానిక ఆత్మకూరు గ్రామ పంచాయతీ సిబ్బంది తో పాటు పరిసర గ్రామాల పంచాయతీ పారిశుధ్య కార్మికులకు ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేసి ప్రారంభించిన ఎంపీడీఓ రాములు నాయక్ ఈ సందర్బంగా మాట్లాడుతూ గ్రామాల్లో నిత్యం పారిశుధ్యంతో సహవాసం చేసే పంచాయతీ పారిశుధ్య కార్మికులు ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి అని కోరారు.మండల వైద్య అధికారి డా.వంశీకృష్ణ గ్రామ పంచాయతీ పారిశుధ్య కార్మికుల ఆరోగ్యాన్ని పరిశీలించి వారి రక్త సాంపిల్స్ ను సేకరించి పరీక్షల నిమిత్తం ల్యాబ్ కు పంపించారు,అవసరమైన మందులను పారిశుధ్య కార్మికులకు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మండల పరిషత్ సూపరిండెంట్ లోకేష్ రెడ్డి,పంచాయతీ కార్యదర్శి ఆనంద్ కుమార్,కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ కరుణాకర్,బిల్ కలెక్టర్ సుదర్శన్,ఏఎన్ఎం మమత,ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది,మరియు గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రైతుల ఖాళీ సంచులకు కరిద్దార్లు "రూ 50 చెల్లించాలి"

**వరంగల్, సెప్టెంబర్ 27 (మన సాక్షి గొంతుక):**



వరంగల్ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ లో రైతుల ఖాళీ సంచులకు 50 రూపాయల చొప్పున రైతులకు చెల్లించే విధంగా మార్కెట్ బైలాను అమలు చేయాలని కార్యదర్శి నిర్మల కు తెలంగాణ రైతు సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా కమిటీ తరపున మెమొరండం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ.. రైతుల పత్తి, మిర్చి కాళీ గన్ని సంచులకు 50 రూపాయల చొప్పున వ్యాపారస్తులు చెల్లించాలని రైతులు బస్తాకో కంటికి 80 రూపాయలు చొప్పున కొనుగోలు చేస్తున్నారు కానీ, వ్యాపారస్తులు (ఖరీదార్లు) నుండి రైతులకు బస్తకోకంటికి 30 రూపాయలు మాత్రమే చెల్లించడం జరుగుతుంది. ఈ విధంగా చెల్లిస్తున్న రూపాయలు మార్కెట్ బైల అనుసారంగా రెండు సంవత్సరాల కు ఒకసారి ఇట్టి బస్తాలకు రేట్లు పెంచవలసిన అవసరం ఉంటుంది. రెండు సంవత్సరాలు కావస్తుంది కాబట్టి మార్కెట్ కార్యదర్శి చొరవ చూపి కాళీ బస్తకో కంటికి ఇప్పుడు. చెల్లిస్తున్న 30 రూపాయలు మరియు మరో20 రూపాయలు పెంచి మొత్తంగా 50 రూపాయ లు రైతుల ఖాళీ బస్తకోకంటికి వ్యాపారులు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా కార్యదర్శి ని కోరడం జరిగినది. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు తెలంగాణ రైతు సంఘం ప్రధాన కార్యదర్శి ఓదేల రాజయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు ఊరటి అంశాలు రెడ్డి, జిల్లా కోశాధికారి సిరుల రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ నగర్ రోడ్డు కు "మరమ్మత్తులు"

**వరంగల్, సెప్టెంబర్ 27 (మన సాక్షి గొంతుక):**




గ్రేటర్ వరంగల్ 14వ డివిజన్ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ ముందు ఎన్టీఆర్ నగర్ కు వెళ్లే దారిలో సుధాకర్ హొటల్ క్రాస్ వద్ద రోడ్డు సరిగ్గా లేకపోవడంతో నిత్య ప్రమాదాలు జరుగుతున్నాయి. దీంతో స్పందించిన ఎన్టీఆర్ నగర్ గ్రామ అభివృద్ధి కమిటీ గౌరవ అధ్యక్షుడు కొత్తపల్లి యాదగిరి, ప్రధాన కార్యదర్శి అడుప మహేష్, శ్రీరామ్ రఘుపతి లు శుక్రవారం రెడీమిక్స్ వేయించి చదును చేశారు. దీంతో వాహనదారులతో పాటు ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

# సికేఎం మరియు ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల లలో "ఘనంగా ప్రపంచ పర్యాటక దినోత్సవం"

**-వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి ఆధ్వర్యంలో నిర్వహించిన**

**-ఖిలా వరంగల్ ర్యాలీ లో పాల్గొన్న వైటిసి, ఎన్సిసి క్యాడెట్లు**






**వరంగల్, సెప్టెంబర్ 27 (మన సాక్షి గొంతుక):**

వరంగల్ లోని సీకేఎం ప్రభుత్వ కళాశాల మరియు ఆర్ట్స్ సైన్స్ కళాశాలలో యువ టూరిజం క్లబ్, ఎన్సిసి, సామాజిక శాస్త్ర విభాగాల ఆధ్వర్యంలో శుక్రవారం ప్రపంచ పర్యాటక దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. ముందుగా వైటిసి, ఎన్సిసి క్యాడెట్లు ఖిలా వరంగల్ లో కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం కళాశాల సెమినార్ హాల్లో గ్రంథ పాలకులు ఎస్ అనిల్ కుమార్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా అసిస్టెంట్ టూరిజం ప్రమోషన్ అధికారి డాక్టర్ పిఆర్ వంశీ మోహన్ మాట్లాడుతూ.. పర్యాటక రంగంలో టూరిస్ట్ గైడ్లు, ట్రావెల్ ఏజెన్సీ, హాస్పిటల్ మేనేజ్మెంట్ తదితర రంగాల్లో విస్తృత ఉపాధి అవకాశాలు ఉన్నాయని, విదేశీ పర్యాటకుల ద్వారా ఎంతో ఆదాయం సమకూరుతుందని తెలిపారు. వరంగల్ లో ఎన్నో చారిత్రక పర్యాటక ప్రదేశాలు ఉన్నాయని వాటి ప్రాధాన్యత గురించి పర్యాటకులకు వివరించాలని తెలిపారు. జిల్లా పర్యాటక శాఖ ద్వారా చారిత్రక పర్యాటక ప్రదేశాలపై అవగాహన కల్పించేందుకు రోడ్ షోలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రపంచ పర్యాటక దినోత్సవం ప్రాధాన్యత గురించి విద్యార్థులు రిపోర్టులను రూపొందించి వివరించారు. అనంతరం సీకేఎం కళాశాల హెరిటేజ్ క్లబ్ పోస్టర్ ను ఆవిష్కరించారు. జీకే రాత పరీక్షలో గెలుపొందిన విద్యార్థులు లిఖిత, అఖిల, ప్రత్యూషలకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన కార్యక్రమాలు ఎంతగానో ఆహ్లాద పరిచాయి. ఈ కార్యక్రమంలో బాటని విభాగం సహాయ ఆచార్యులు డాక్టర్ కేఎల్వి వరప్రసాదరావు, పర్యాటక దినోత్సవం కో-ఆర్డినేటర్ కెప్టెన్ డాక్టర్ పి సతీష్ కుమార్, కన్వీనర్ డాక్టర్ ఏ హరిబాబు, కో-కన్వీనర్లు టి రాజేష్, డాక్టర్ ఎం అంజయ్య, అధ్యాపకులు డాక్టర్ స్రవంతి, ప్రకాశం, జి ప్రేమ్ కుమార్, సూపరిండెంట్ జి శ్రీనివాస్, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## పేద ప్రజల పక్షాన పోరాడేది సిపిఎం పార్టీయే



**సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్**

**మన సాక్షి గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం.**

బచ్చన్నపేట మండలం పోచన్నపేట గ్రామంలో సిపిఎం పార్టీ 16వ గ్రామ శాఖ మహాసభల సందర్భంగా ఎర్రజెండాను సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు శాఖ కార్యదర్శి అయిన మహంకాళి జనార్ధన్ జండా ఆవిష్కరించారు ,అనంతరం పోచన్నపేట గ్రామంలోని పురవీధుల గుండా మహా ప్రదర్శన చేసి అనంతరం జరిగిన మహాసభలో కళ్లెం నరసింహులు అధ్యక్షతన నిర్వహించారు,ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్ మాట్లాడుతూ ,పేద ప్రజల పక్షాన పోరాడేది సిపిఎం పార్టీ ఒకటేనని పోరాటాలతోనే సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు కేంద్రంలో బిజెపి మోడీ ప్రభుత్వం మూడవసారి అధికారంలోకి వచ్చిందని మోడీ ప్రభుత్వం మూడు సార్లు అధికారంలోకి వచ్చిన పేద ప్రజలకు చేసింది ఏమీ లేదని ఇచ్చినటువంటి హామీలను తుంగలో తొక్కి కార్పోరేట్ శక్తులకు పేద ప్రజలపై ధరల భారాలు మోపి పేద ప్రజలను నడ్డి విరుస్తున్నాడని అన్నారు అలాగే రాష్ట్రంలో కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ఎన్నికల కంటే ముందు ఆరు గ్యారెంటీల పథకాన్ని తీసుకువచ్చినని 6 గ్యారంటీల పథకాలను ప్రజలకు రేషన్ కార్డు లింక్ పెట్టి వాటిని పేదలకు అందకుండా చేస్తున్నాడని అన్నారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్నటువంటి ప్రజా వ్యతిరేకమైన విధానాలకు సిపిఎం పార్టీ భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు చేస్తామని అన్నారు, ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు రావుల రవీందర్ రెడ్డి, మిన్నలపురం ఎల్లయ్య, తాడెం రాములు, మహంకాళి జనార్ధన్, ఇంజ ఎల్లయ్య, చింతపండు కిష్టయ్య ,శ్రీపతి మల్లయ్య, పరదేశి సిద్ధులు, మార్త వెంకటేశం, వేముల రాణి, తదితరులు పాల్గొన్నారు ,అనంతరం గ్రామ శాఖ మహాసభలో బత్తుల సిద్ధులను పార్టీ సభ్యులు శాఖ కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## బతుకమ్మ ఆట స్థలం చదును

**-ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఆదేశానుసారం**

**-డోజర్ తో స్థలం చదును చేయించిన**

**-ఎన్టీఆర్ నగర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఈర్ల రాజేందర్**



వరంగల్, సెప్టెంబర్ 27 (మన సాక్షి గొంతుక):

వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఆదేశాల మేరకు శుక్రవారం 14వ డివిజన్ ఎన్టీఆర్ నగర్ లో స్థానిక కార్పొరేటర్ తూర్పాటి సులోచన సారయ్య డివిజన్ అధ్యక్షుడు సయ్యద్ ఇంతియాజ్ లు బతుకమ్మ ఆట స్థలాన్ని చదును చేయించేందుకు డోజర్ పంపించారు. ఎన్టీఆర్ నగర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఈర్ల రాజేందర్ దగ్గరుండి బతుకమ్మ ఆట స్థలాన్ని చదును చేయించారు. మరికొద్ది రోజుల్లో బతకమ్మ పండగ ప్రారంభమవుతున్న నేపథ్యంలో మహిళలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు రాజేందర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎన్టీఆర్ నగర్ ప్రధాన కార్యదర్శి పిట్ట నగేష్ నాయకులు కొమ్ము వినయ్, గోదాసి పూర్ణచందర్, యూత్ అధ్యక్షుడు కస్తూరి భరత్, కొమ్ము శ్రీకాంత్, బొజ్జ కిరణ్, ఎస్ కె అస్లాం, గుగులోతు మల్లేష్, అకిన సాయి తదితరులు పాల్గొన్నారు.

## మండల విద్యాధికారిగా నోముల యాదగిరి బాధ్యతల స్వీకరణ...

**మన సాక్షి గొంతుక ప్రతినిధి/గుర్రంపోడు..**



గుర్రంపోడు మండల విద్యాధికారిగా కొప్పోలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు నోముల యాదగిరి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు ఈ సందర్భంగా ఎంఈఓ యాదగిరి మాట్లాడుతూ మండలంలో ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య అందుతుందని అన్నారు ప్రభుత్వ పాఠశాలల బలోపేతమే తన లక్ష్యమన్నారు మండల విద్యాధికారి యాదగిరిని పి ఆర్ టి యు సంఘ నాయకులు ఘనంగా పూలమాలలు శాలువాలతో సత్కరించారు కార్యక్రమంలో పిఆర్టియు మండల శాఖ అధ్యక్ష కార్యదర్శులు ఎండి గౌస్ మొయినుద్దీన్ మధుసూదన్ రెడ్డి పాశం శ్రీనివాస్ రెడ్డి శ్రవణ్ కుమార్ రమేష్ భద్రారెడ్డి తదితరులు ఉన్నారు

## పేకాట స్థావరం పై దాడి

**-ఎల్లాపూర్ ఊరగుట్టపై పేకాట ఆడుతున్న ఏడుగురుని అరెస్ట్ చేసిన**

**-టాస్క్‌ఫోర్స్ మరియు హసన్ పర్తి పోలీసులు**



వరంగల్, సెప్టెంబర్ 27 (మన సాక్షి గొంతుక):

టాస్క్‌ఫోర్స్ ఏసీపి మధుసూదన్ సూచనలతో పేకాట సమాచారం మేరకు, హన్మకొండ జిల్లా హసన్ పర్తి మండలంలోని ఎల్లాపూర్ ఉరి శివారు లో గల ఊరగుట్టపై పేకాట ఆడుతున్న వేషోజూ రాము, బాషబోయిన రాంబాబు, కుర్మ సురేష్, వల్లెపు నాగరాజు, రాపోలు శ్రీను, గోపరాజు కుమార్, ఎర్ర రాజు అనే (7)ఏడుగురుని టాస్క్‌ఫోర్స్ మరియు హసన్ పర్తి పోలీసులు సంయుక్తంగా దాడి చేసి పట్టుకొని 5,510/- రూపాయలు, పేక ముక్కలు మరియు స్కోరు కార్డ్ స్వాధీనం చేసుకుని విచారణ నిమిత్తం హసన్ పర్తి పోలీసులకు అప్పగించడం జరిగిందని టాస్క్‌ఫోర్స్ ఇన్స్పెక్టర్ ఎస్ రవి కుమార్ తెలిపారు.

## మందమర్రి చెరువు శిఖం సర్వే

## "భూ" అక్రమ కట్టడాలపై అధికారుల దృష్టి

**మన సాక్షి గొంతుక, సెప్టెంబర్ 27. (చెన్నూర్)**

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు, మందమర్రి చెరువు శిఖం పరిధిలో ఇరిగేషన్ మరియు రెవెన్యూ శాఖలు సంయుక్తంగా సర్వేలను చేపట్టాయి. ఈ సర్వేలో చెరువు పరిధిలోని ప్రభుత్వ భూములు, ఎఫ్‌టిఎల్ (ఫుల్ ట్యాంక్ లెవల్) హద్దులు మరియు బఫర్ జోన్ పరిమాణాలను పరిశీలించడం జరుగుతోంది. అధికారులు వెల్లడించిన వివరాల ప్రకారం, ఈ సర్వే ప్రధానంగా "భూ" అక్రమణ బఫర్ జోన్ పరిధిలో ఉన్న బహుళ అంతస్తుల నిర్మాణాలను నిర్ధారించడానికీ దోహదపడుతుందని






తెలిపారు.శుక్రవారం ఉదయం నుండి, ఇరిగేషన్ మరియు రెవెన్యూ శాఖల అధికారులు తమ పనులను ప్రారంభించారు. ఇరిగేషన్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ రమ్య మాట్లాడుతూ, కలెక్టర్ ఆదేశాల ప్రకారం, సర్వేను ప్రారంభించాం. ఈ సర్వే ద్వారా భూముల హద్దులను, ఎఫ్‌టిఎల్ మరియు బఫర్ జోన్ పరిమాణాలను ఖచ్చితంగా గుర్తించడం జరుగుతుంది. నివేదికను రెవెన్యూ శాఖకు అందించి, తదుపరి చర్యలు తీసుకోబడతాయి అని వెల్లడించారు.రెవెన్యూ ఆర్ఐ అధికారి గణపతి రాథోడ్ మాట్లాడుతూ, సర్వే పూర్తయిన తర్వాత నివేదికను జిల్లా పాలనాధికారికి అందించడం జరుగుతుంది. ఈ నివేదికలో 'భూ' ఆక్రమణ అక్రమ కట్టడాలపై సమాచారాన్ని పొందుపరుస్తాం. అవసరమైన చర్యలు తీసుకోవడం కోసం ఉన్నతాధికారులకు నివేదిక సమర్పిస్తాము అని తెలిపారు. రెవెన్యూ మరియు ఇరిగేషన్ శాఖ అధికారులు ఈ సర్వే ఇంకా పూర్తి కాలేదని, రేపు కూడా పూర్తి స్థాయిలో సర్వే నిర్వహిస్తామని ప్రకటించారు.ఈ కార్యక్రమం లో స్థానిక ప్రజలు ఈ చర్యలు,చెరువు పరిధిలో ఉన్న అక్రమ నిర్మాణాలను అరికట్టడంలో మరియు ప్రభుత్వ భూములను కాపాడడంలో కీలకమైన ఆధారాలుగా ఉన్నతాధికారులు పరిగణలోకి తీసుకోవచ్చని భావించారు.

## ప్రభుత్వ కార్యాలయాల్లో సీఎం రేవంత్ రెడ్డి "ఫోటో పెట్టడం హర్షనీయం"

**-41వ డివిజన్ కాంటెస్టెడ్ కార్పొరేటర్ ఎండి యూసుఫ్ (తబ్బు)**



వరంగల్, సెప్టెంబర్ 27 (మన సాక్షి గొంతుక):

రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టరేట్లు, డివిజన్, మండల అధికారులకు ప్రభుత్వ కార్యాలయాల్లో సీఎం రేవంత్ రెడ్డి ఫోటో తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ఉత్తర్వులు ఇవ్వడం పట్ల 41వ డివిజన్ కాంటెస్టెడ్ కార్పొరేటర్ ఎండి యూసుఫ్ (తబ్బు) హర్షం వ్యక్తం చేశారు. అక్టోబర్ 7వ తేదీ లోపు అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొత్త ఫోటో ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ఆదేశించిందన్నారు. ప్రజా ప్రభుత్వానికి కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలుపుతున్నానని ఎండి యూసుఫ్ (తబ్బు) ఒక ప్రకటన లో తెలిపారు.

## ఢిల్లీ జాతీయ కార్యాలయంలో జరిగిన బీజేవైఎం సమావేశంలోపాల్గొన్న

బీజేవైఎం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు సెవెళ్ల మహేందర్

మన సాక్షి గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో



ఢిల్లీ జాతీయ కార్యాలయంలో జరిగిన బీజేవైఎం సమావేశంలో పాల్గొని ప్రశాంగించడం జరిగింది. ఈ సమావేశంలో బీజేపీ ప్రధాన కార్యదర్శి సునీల్ బాన్సల్,బీజేవైఎం జాతీయ అధ్యక్షులు తేజస్వి సూర్య పాల్గొని భవిషత్తు కార్యాచరణ పై చర్చించడం జరిగింది

## అంజన్న ను దర్శించుకున్న శ్రీశ్రీశ్రీ కమలానంద భారతి స్వామి

**మన సాక్షి గొంతుక /మల్యాల ప్రతినిధి**





మల్యాల మండలం కొండగట్టు శ్రీ ఆంనేయస్వామివారిని శుక్రవారం సాయంత్రం శ్రీశ్రీశ్రీ కమలానంద భారతి స్వామి, శ్రీ భువనేశ్వరి పీఠం శ్రీ చిదానందాశ్రమం కృష్ణా జిల్లా ఆంధ్ర ప్రదేశ్ చెందిన స్వాములు శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానం సందర్శనార్థం కొండగట్టు రావడంతో ఆలయ ఈవో రామకృష్ణారావు ఆలయ అర్చకులు సిబ్బంది వారికి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం వారు స్వామివారి దర్శనం చేసుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వహణ అధికారి రామకృష్ణారావు ఆలయ సిబ్బంది అర్చక బృందం తదితరులు పాల్గొన్నారు.

# మెడ్ ల్యాబ్ డియాగ్నోస్టిక్ ప్రారంభోత్సవం

**మనసాక్షి గొంతుక /మొయినబాద్ సెప్టెంబర్**





ప్రజలకు మెరుగైన వైద్య సేవాలు అందించి జనాదరణ పొందాలని కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల నియోజకవర్గం ఇంచార్జ్ పామేనా భీమ్ భరత్ అన్నారు.శుక్రవారం మండల కేంద్రంలో యెన్కెపల్లి గ్రామస్తులు డాక్టర్ అల్లం దయానంద్ అత్యధిక అడ్వాన్స్ పరికరాలతో అనుభవజ్ఞులైన వైద్య బృందంచే మెడ్ ల్యాబ్ డయాగ్నొస్టిక్ స్కానింగ్ సెంటర్ ని ఏర్పాటు చేసి ప్రారంభించారు.. కార్యక్రమానికి పామన భీమ్ భరత్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రానికి అందుబాటులో అత్యవసర మెరుగైన సేవలకు సరైన వ్యాధి నిర్ధారణ ల్యాబ్ లేనందున స్థానికులు నగరానికి వెళ్లే అవసరం ఏర్పడేదని, నేడు మేడ్ ల్యాబ్ దయాగ్నోస్టిక్ స్కానింగ్ సెంటర్ ద్వారా తక్కువ ఖర్చులతో ప్రజలకు అందుబాటులో అత్యధిక పరికరాలతో స్థానికులకు సేవలు అందించడం హర్షించదగ్గ విషయమని అన్నారు. ల్యాబ్ వ్యవస్థాపకులు డాక్టర్ దయానంద అల్లం మాట్లాడుతూ అన్ని వ్యాధులకు మరియు వివిధ రకాల రక్త పరీక్షలు,తక్కువ ధరలతో ప్యాకేజీలు, అత్యాధునికమైన డిసి -70 అల్ట్రాసౌండ్ స్కానింగ్ ,మరియు డిజిటల్ ఎక్సరేలు అనుభవజ్ఞులై సీనియర్ వైద్యులచే 5నిమిషాలలో రిపోర్ట్ విశ్లేషణ అందిస్తున్నామని తెలిపారు. కావున మండల ప్రజలు తమ సేవలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో వై. మహేశ్వర్ రెడ్డి. కన్సల్ట్ రేడియాలజిస్ట్ డాక్టర్ శేఖర్ రెడ్డి, అల్లం రామచందర్ గౌడ్, డాక్టర్ అల్లం సాయికిరణ్ గౌడ్ . అల్లం తేజు అల్లం శ్రీకాంత్ గౌడ్.స్థానిక నాయకులు ల్యాబ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జనగామ గుండ్ల గడ్డ దేవి నవరాత్రుల మహోత్సవం

**మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ (సెప్టెంబర్ 27):**



పట్టణంలోని గుండ్లగడ్డ కృష్ణ బావి దగ్గర గత 6 సంవత్సరాలుగా అమ్మవారి దీవెనలతో సుఖశాంతులతో అంగరంగ వైభవంగా దేవీ నవరాత్రులు జరుపుకుంటున్నారు.శుక్రవారం అమ్మవారి గుంజ కారకం జరిగింది.28 వార్డులో స్థానిక ప్రజలు ,పెద్దలు,ప్రముఖులు,పిల్లల కోరిన కోరికలు నెరవేర్చే తల్లిగా తెలిపారు. కార్యక్రమంలో గణేష్ యూత్ కమిటీ సభ్యులు గట్టు దామోదర్,ఎనగందుల శ్రీనివాస్,దుబాయ్ శేషు,గుజనేని త్రియంబకేష్,చెర్లోజు నవీన్ కుమార్,ఆకుల నరేష్,గోగికర్ శివాజీ,శ్రీకాంత్,కట్కూరి మహేష్ , బొల్లం కార్తీక్,నార్ల సాయి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ కార్మికులకు ఆరోగ్య పరీక్షలు

**మన సాక్షి గొంతుక న్యూస్మహమ్మదాబాద్ సెప్టెంబర్ 27**



స్వచ్ఛతాహి సేవా కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మహమ్మదాబాద్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గ్రామపంచాయతీ కార్మికులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రహమత్ మాట్లాడుతూ 60 సంవత్సరాలు పైబడిన వారు ఆరోగ్యం పట్ల మరింత జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందని సూచించారు. సీజనల్ రోగాలు రాకుండా ఉండేందుకు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. మండలంలోని గ్రామపంచాయతీ కార్మికులందరికీ పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. కార్యక్రమంలో ఏఎన్ఎం లలిత, గిరిజ, అంబదాస్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**మన సాక్షి గొంతుక /మల్యాల ప్రతినిధి**




మల్యాల మండలం లో 75 మంది లబ్ధి దారులకు కళ్యాణ లక్ష్మి, షాధి ముబారక్ చెక్కులను నియోజకవర్గ ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం శుక్రవారం రైతు వేదికలో పంపిణీ చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం ఏర్పాటు చేసిన కళ్యాణ లక్ష్మి, షాదిముబారకు వంటి కార్యక్రమాలను ఎలక్షన్ ముందు ఇచ్చిన హామీలు లో భాగంగా అమలు



చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ధన్య వాదాలు తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం మాట తప్పనిది అని, ఏక కాలంలో రైతులకు 2 లక్షల రుణ మాఫీ చేశామని,దసరా తర్వాత నియోజక వర్గానికి అర్హులైన వారికి ఇందిరమ్మ ఇళ్లను నిర్మిస్తామని,అవినీతి కి తావు లేకుండా పని చేస్తున్నామని ఎమ్మెల్యే అన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఆనంద రెడ్డి,మాజీ ఎంపీపీ ఆది రెడ్డి,రామలింగ రెడ్డి, మల్లేశం,మాజీ ఎంపీపీ రవళి మల్యాల మండల ఎస్సీ అధ్యక్షులు తిరుపతి, సతీష్ రెడ్డి, రామాంజనేయులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు తహాశీల్దారు,ఎంపిడిఓ మరియు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# యువత కోసం మేము సైతం

**మన సాక్షి గొంతుక /రంగా రెడ్డి బ్యూరో**



షాద్ నగర్ పట్టణంలోని బుగ్గారెడ్డి గార్డెన్ లో విద్యార్థుల కోసం నిర్వహించిన యువత కోసం మేము సైతం అనే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ హాజరయ్యారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ,,పిల్లల కోసం వారి భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఇలాంటి మంచి కార్యక్రమాలు నిర్వహించడం శుభ పరిణామం విద్యార్థుల భవిష్యత్తుకై శిక్షణ నైపుణ్య కార్యక్రమాలను విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన శిక్షకుడు సేవక్ కుమార్ మరియు నిర్వాహకులు పెంటన్న, కె కె కృష్ణ,దర్శన్ ని అభినందించారు.పెద విద్యార్థులను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ మొక్కై వంగనిది మానై వంగునా అన్నట్టుగా సామెత ఏదైతే ఉన్నదో బాల్య దశ బంగారు దశ ఈ దశలో మంచి అలవాట్లు నేర్చుకుంటే వారు చైతన్య వంతులుగా తీర్చిదిద్దితే సమాజంలో ఒక మంచి యువతగా తయారవుతారన్నారు.ఇలాంటి నైపుణ్య శిక్షణ ఏర్పాటు చేయడం వలన వారి జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారు అని అన్నారు.ఈ కార్యక్రమంలో షాద్ నగర్ మున్సిపల్ కమిషనర్ వెంకన్న, కాంగ్రెస్ పార్టీ నాయకులు కృష్ణారెడ్డి,శ్రీనివాస్,అక్రమ్,అందెమోహన్,ఆకాష్ నాయక్ (%ూ×ూఖీ%) దర్శన్ మరియు యువకులు శ్రీను,రాజు,అశోక్, బుగ్గారెడ్డి హాస్పిటల్ ఉద్యోగస్తులు,అని పాఠశాల ఉపాధ్యాయ బృందం,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు...



# ఏసీబీ వలలో అవినీతి చేపలు

### లంచం తీసుకుంటూ దొరికిపోయిన అధికారులు

### జనగామలో ఆర్ అండ్ బీ ఈఈ తోపాటు పట్టుబడ్డ టెక్నికల్ అసిస్టెంట్

### సరూర్ నగర్ రెసిడెన్షియల్స్కూల్ ప్రిన్సిపాల్ ప్రభుదాస్ ..

### ఉట్నూర్ ఐటీడీఏలో డిప్యూటీ డైరెక్టర్,మోకరాల శ్రీధర్ రెడ్ హ్యాండెడ్ గా పట్టివేత

**మన సాక్షి గొంతుక న్యూస్ డెస్క్/హైదరాబాద్:**


జనగామలో అనిశా కు చిక్కిన అధికారులు

రాష్ట్రంలో వేర్వేరు చోట్ల ముగ్గురుఅవినీతి అధికారులను వలపన్ని పట్టుకున్నారు ఏసీబీ అధికారులు.జనగామ జిల్లా కేంద్రంలోని కలెక్టర్కార్యాలయంలో పనిచేస్తున్న ఆర్అండ్ బీ ఈఈ హుస్సేన్,టెక్నికల్అసిస్టెంట్ రవీందర్ అవినీతి నిరోధక శాఖ అధికారులకి చిక్కారు.రూ.14 వేలులంచం తీసుకుంటూ రెడ్హ్యాండెడ్ గా దొరికిపోయారు.లింగాల ఘణపురం మండలానికిచెందిన మాజీ సైనికుడు పెట్రోల్ బంక్ ఎన్వోసీ సర్టిఫికెట్ కోసందరఖాస్తు చేసుకోగా,ఆర్ అండ్ బీ ఈఈ హుస్సేన్ లంచండిమాండ్ చేశారు.దీంతో బాధితుడు ఏసీబీని ఆశ్రయించాడు.రంగారెడ్డి జిల్లా సరూర్ నగర్ లోని విక్టోరియా మెమోరియల్ హెూంరెసిడెన్షియల్ స్కూల్ ప్రిన్సిపాల్ ప్రభుదాస్ రూ.29 వేలు లంచంతీసుకుంటుండగా అవినీతి నిరోధకశాఖ అధికారులు పట్టుకున్నారు.అదేవిధంగా ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్ ఐటీడీఏ లో డిప్యూటీ డైరెక్టర్మోకరాల శ్రీధర్ రూ.4వేలు లంచం తీసుకుంటుండగా వలపన్నిపట్టుకున్నారు.కాగా ఒక్క రోజే ముగ్గురు అధికారులు ఏసీబీకిచిక్కడం రాష్ట్రవ్యాప్తంగా హాట్ టాపిక్ అయింది.

# వరూధిని విరహం ఒక గొప్ప పౌరాణిక ప్రణయ గీతం ప్రోమో విడుదల

**మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:**



అల్లసాని పెద్దన రచించిన మనుచరిత్ర అనే పౌరాణిక గ్రంథం నుండి తీసుకున్న వరూధిని ప్రవరాఖ్యుల ప్రణయ సన్నివేశాన్ని గేయ రూపంలో "వరూధిని విరహం" పేరున తెరకెక్కించారు.దీనికి సంబంధించిన ప్రోమో పోస్టర్ శుక్రవారంకవులు కళాకారుల ఐక్యవేదిక అధ్వర్యంలోజనగామలో విడుదల చేసారు. ప్రముఖ కవి పెసరు లింగారెడ్డి ఈ పాట "మనం ఛానల్ " ద్వారా యూట్యూబ్ లో శుక్రవారం నాడు విడుదల కానుంది.ప్రముఖ జానపద గాయకులు శిరీష,బొడ్డు దిలీప్ పాడిన ఈ పాటకు సాహిత్యాన్ని పెసరు లింగా రెడ్డి సమకూర్చగా,ప్రవీణ్ కాయితోజు స్వరకల్పన చేసి చక్కటి సంగీతాన్ని అందించారు.కేరళ,కర్ణాటక రాష్ట్రాల సరిహద్దుల్లో ఉన్న సుందరమైన ప్రాంతాల్లో పాటను చిత్రీకరించి,ప్రేక్షకులకు హిమాలయ పర్వతాల అందాలను చూపించడం ద్వారా ఒక ఆహ్లాదకరమైన వాతావరణంలోకి తీసుకు పోతారు లింగారెడ్డి.యూట్యూబ్ స్టార్స్ ప్రియా శర్మ,శ్రీకాంత్ నాయక్ వరూధిని - ప్రవరాఖ్యుల పాత్రలను పోషించి,తమ సహజ నటనతో ఆకట్టుకున్నారు. అప్పుడప్పుడు సందేశాత్మక పాత్రలలో నటిస్తున్న పెసరు లింగారెడ్డి కూడా ఒక ప్రత్యేక పాత్రలో కనిపించనున్నారు. ఈ పాటలో.ఆశల సాయిదీప్ అందమైన సినిమాటోగ్రఫీ,మహిపాల్ నాయక్ చక్కని కొరియోగ్రఫీ అందించగా,లింగప్ప మేకప్ కళాకారులను అద్భుతంగా ప్రదర్శింప చేసింది.కర్ణాటక రాష్ట్రానికి చెందిన సీసీఆర్టీ అధ్యక్షులు చిన్నప్పగౌడ శిష్యులు నలుగురు అమ్మాయిలు గాంధర్వ కన్యలుగా నటించి మంచి నృత్యాన్ని ప్రదర్శించారు.మొత్తానికి సాహిత్యాన్ని సుసంపన్నం చేస్తూ,సుమధుర సుస్వర సంగీతాన్ని సమ్మిళితం చేసి,అందమైన ప్రదేశాలను ప్రేక్షకులకు చూపిస్తూ,ఒక అద్భుతమైన,ఆహ్లాదకరమైన పాటను అందించిన పెసరు లింగారెడ్డికి అనేక మంది సాహితీ విమర్శకుల నుంచి ప్రశంసలు వెల్లివిరుస్తున్నాయి. మనం ఛానల్ ద్వారా యూట్యూబ్ లో వస్తున్న ఈ పాటను మనమందరం ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని ప్రముఖ కవులు,కళాకారులు జి.కృష్ణ, అయిలా సోమనర్సింహచారి, పెట్లోజు సోమేశ్వరాచారి,లగిశెట్టి ప్రభాకర్,చిలుమోజు దక్షిణామూర్తి, కొట్టె శ్రీలత,బుదారపు లావణ్య కోరారు.

# ఆచార్య శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ గారి 109వ జయంతి నివాళులు

**మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:**



పట్టణంలోని స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ గారి జయంతి సందర్భంగా జనగామ పోపా అధికార ప్రతినిధి పిట్టల సతీష్ అధ్యర్యంలో ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ గారి జయంతి వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా పద్మశాలి సంఘం నాయకులు వేముల బాలరాజు,పోపా అధ్యక్షులు దోర్నాల వెంకటేశ్వర్లు,జిల్లా పద్మశాలి కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ అధ్యక్షులు సామల పరమేశ్వర్ పాల్గొని మాట్లాడుతూ పద్మశాలి ముద్దుబిడ్డ అయిన ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ గారి జయంతి వేడుకలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం సంతోషం అని,ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం తన మంత్రి పదవికీ(1969 సం.లోనే)రాజీనామా చేసిన మొట్టమొదటి ప్రజాప్రతినిధి ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ గారి విగ్రహాన్ని జనగామ జిల్లా కేంద్రం ప్రధాన కూడలిలో పెట్టాలిలని మనవి చేస్తున్నామన్నారు.బాపూజీ నివాసంమైన తెలంగాణ ఉద్యమానికి కేంద్ర బిందువు ఐనటువంటి జలదృశ్యం లో తెలంగాణ సాంస్కృతిక కేంద్రాన్ని కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు మీద ఏర్పాటు చేయాలన్నారు.కొండా లక్ష్మణ్ బాపూజీ గారికి భారత రత్న ప్రకటించాలన్నారు.తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమానికి ఆది గురువు కాబట్టి తెలంగాణ రాష్ట్రం లోని జనగామ జిల్లాను ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు పెట్టాలని డిమాండ్ చేశారు.సామాజిక న్యాయం కోసం హక్కుల కోసం తన జీవిత కాలం ప్రజల మధ్య ఉంటూ,ప్రజల పక్షాన పోరాడిన ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ గారి జయంతి రోజు (సెప్టెంబర్ 27)ను జాతీయ సెలవు దినంగా ప్రకటించాలన్నారు.

# ఐటీఐ కోర్సులలో ఉపాధి అవకాశాలు ఎక్కువ

**రీజినల్ డిప్యూటీ డైరెక్టర్ యస్.రాజా**

**మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:**




పట్టణంలోని స్థానిక శ్రీ సాయి తేజ ఐటీఐ,శ్రీ సాయి ఆదిత్య ఐటీఐ శివునిపల్లిలోని ఐటీఐ విద్యార్థుల స్నాతకోత్సవం సందర్భంగా ఐటీఐ ప్రిన్సిపాల్ పిల్లలమర్రి వెంకటేశం అధ్యక్షతన ముఖ్య అతిథిగా రీజినల్ డిప్యూటీ డైరెక్టర్ యస్ రాజా పాల్గొని మాట్లాడుతూ ప్రస్తుతం ఐటీఐ విద్యార్థులకు అనేక అవకాశాలు వున్నాయని,వారి నైపుణ్యల మీద వారి వేతనము ఆధారపడి ఉంటుంది అని తెలిపారు.కావున విద్యార్థులు ఐటీఐ కోర్సులోనే మంచి నైపుణ్యాలు సాధించాలని తెలిపారు.ప్రస్తుతము ప్రభుత్వం ఐటీఐ విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు.విద్యార్థులు ఐటీఐ కోర్సులలో జాయిన్ అయి మంచి ఉపాధి అవకాశాలు పొందాలని కోరారు.ప్రభుత్వము ఐటీఐ ల అభివృద్ధికి కంకణము కట్టుకుందని,నూతనంగా ఐటీఐలలో అడ్వాన్స్ ట్రైనింగ్ సెంటర్లు ఏర్పాటు చేస్తుంది అని విద్యార్థులు ఐటీఐ కోర్సులలో ప్రవేశము పొంది మంచి నైపుణ్యాలు పొందాలని కోరారు. విశిష్ట అతిథి జిల్లా కన్వీనర్/ ప్రిన్సిపాల్ ప్రభుత్వ ఐటీఐ ఆలేరు బి.హరికృష్ణ మాట్లాడుతూ జిల్లాలోని ఐటీఐ కోర్సులలో పాస్ అయిన విద్యార్థులందరికి ఉపాధి అవకాశాలు కల్పించడం జరుగుతుందని,త్వరలో మరిన్ని జాబ్ మేళాలు నిర్వహిస్తామని తెలిపారు.ఐటీఐ ప్రిన్సిపాల్ పిల్లలమర్రి వెంకటేశం మాట్లాడుతూ మా ఐటీఐ విద్యార్థులు మంచి శిక్షణ ద్వారా ఉపాధి అవకాశాలు ఎక్కువ అందుకొంటున్నారని,విద్యార్థులు ఐటీఐ కోర్సులలో ప్రవేశము పొందాలని కోరారు.విద్యార్థులకు స్నాతకోత్సవంలో భాగంగా ఐటీఐ కోర్సు పూర్తి అయిన విద్యార్థులకు సర్టిఫికెట్లు ప్రధానం చేశారు.స్కెండర్ కంపెనీ,లింక్ వెల్ కంపెనీ ప్రతినిధులు ఐటీఐ విద్యార్థులకు నిర్వహించిన జాబ్ మేళా లో భాగంగా 25 విద్యార్థులకు ఆఫర్ లెటర్స్ అందించారు.ఈ కార్యక్రమంలో కె.కవిత,పి.విజయలక్ష్మి,శ్రీ సాయి ఆదిత్య ఐటీఐ ప్రిన్సిపాల్ కె.సాయి తేజస్విని,ఎస్.ఆర్ ఐటీఐ ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు,సాయి వైష్ణవ్,ఐటీఐ సిబ్బంది దేవరాజు, కరుణాకర్,మీనా,అరుణ,ఉమేష్, విష్ణు,అమల తదితరులు పాల్గొన్నారు.

# తీన్మార్ మల్లన్న పై రెడ్డి జాగృతి అక్రమ కేసును వెంటనే ఉపసంహరించుకోవాలి

**ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న టీమ్ రాష్ట్ర కమిటీ సభ్యుడు అచ్చునూరి కిషన్ ముదిరాజ్**



**మన సాక్షి గొంతుక న్యూస్ డెస్క్/హైదరాబాద్:**

తెలంగాణ రాష్ట్రంలో బీసీ లకు జరుగుతున్న అన్యాయాన్ని నిత్యం తన క్యూ న్యూస్ వేదికగా ప్రజలను చైతన్య పరుస్తున్న ఎమ్మెల్సీ

తీన్మార్ మల్లన్న పై రెడ్డి జాగృతి అక్రమ కేసును వెంటనే ఉపసంహరించుకోవాలని తీన్మార్ మల్లన్న టీమ్ రాష్ట్ర కమిటీ సభ్యుడు అచ్చునూరి కిషన్ ముదిరాజ్ అన్నారు. ఒక ప్రకటనలో వారు మాట్లాడుతూ తీన్మార్ మల్లన్న ప్రతి రోజు మార్నింగ్ న్యూస్ లో బిసిలు అన్ని రంగాలలో వెనుకబాటుకు గురౌతున్నారు అని,బీసీ లను అభివృద్ధి కి ఆమడ దూరంలో అగ్రకులాలు నెట్టి వేస్తున్నాయని,విద్యా,వైద్య, రాజకీయ,సామాజిక,న్యాయ,అన్ని రంగాల్లో బిసిలకు అన్యాయం జరుగుతుంటే బిసి సమాజాన్ని మేల్కొలిపే ప్రయత్నాలు చేస్తుంటే అది చూసి ఓర్వలేక బిసి ఉద్యమాన్ని ఎలాగైనా నీరుగార్చాలని కుట్రపన్ని రెడ్డి జాగృతి కి సంబంధించిన వ్యక్తులు ఘట్కేసర్ పోలీస్ స్టేషన్ లో మల్లన్నపై ఫిర్యాదు చేయడం సిగ్గుచేటన్నారు.తీన్మార్ మల్లన్న పై గత కేసీఆర్ ప్రభుత్వం అనేక రకాలుగా బెదిరింపులు,దాడులు, అక్రమ కేసులు,జైల్లో నిర్బంధించినప్పడే ఎవరికి భయపడలేదు,తలవంచలేదు.ఇంకా రెట్టించిన ఉత్సాహంతో గత తొమ్మిది సంవత్సరాల కేసీఆర్ ప్రభుత్వాన్నే గద్దెదించిన మహా శక్తి,బిసిల,సామాన్య ప్రజల గొంతుక తీన్మార్ మల్లన్న అని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదన్నారు.ఇప్పుడు తీన్మార్ మల్లన్న పై పెట్టిన కేసులు కొత్త ఏమీ కాదు.అవి బిసి సమాజం చైతన్యానికి ప్రతీకలుగా నిలుస్తాయి.కావున రెడ్డి జాగృతి వారు పెట్టిన కేసును వెంటనే ఉపసంహరించుకోవాలని తీన్మార్ మల్లన్న టీమ్ తరపున కోరుతున్నాం అన్నారు.